ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 17-10-2025 సంపుటి : 1 సంచిక :121 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



- వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొని ఇల్లు ప్రారంభించారు.
- ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని పేర్కొన్నారు. మిగతా 2లో

## కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు

హాజరైన ప్రధాని మోదీ, గవర్నర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రధాని మోదీ దేశానికి దొరికిన అదృష్టమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

జీఎస్టీ తగ్గింపుతో 99% వస్తువులు 5% పన్ను పరిధిలోకి వచ్చాయని స్పష్టీకరణ

కర్నూలు, కడప ప్రజలకు సీఎం చంద్రబాబుగుడ్ న్యూస్ తెలిపారు.

ప్రధాని మోడీ సమక్షంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కర్నూలులో నిర్వహించిన జీఎస్టీ బహిరంగ సభలో ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో చంద్రబాబు కలిసి పాల్గొన్నారు.

కడపలో స్టీల్ ప్లాంట్, స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ఇది ప్రారంభం మాత్రమే: సీఎం చంద్రబాబు**


**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం**

**సూపర్ సేవింగ్స్ ఆరంభమేనని, మరిన్ని పథకాలు రాబోతున్నాయి**

**కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ**

కర్నూలు, కడప ప్రజలకు సీఎం చంద్రబాబుగుడ్ న్యూస్ తెలిపారు. ప్రధాని మోడీ సమక్షంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.కర్నూలులో నిర్వహించిన జీఎస్టీ బహిరంగ సభలో ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో చంద్రబాబు మిగతా 2లో

"సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోడీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేత. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు.



## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది



- మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు సహా 61 మంది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే.
- ఈ పరిణామంపై కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మిగతా 2లో

## పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి డబ్బు ముడుతోంది




ఆ డబ్బు కోసమే భారత్ తో అమెరికా బంధాన్ని తెంచేస్తున్నాడని ఆరోపణ

40 ఏళ్ల దౌత్య సంబంధాలను వదులుకున్నాడని ఫైర్

చైనాను ఎదుర్కోవడంలో అమెరికాకు అత్యంత కీలక భాగస్వామి భారత్

40 సంవత్సరాలుగా భారత్ తో అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని అగ్రరాజ్యానికి చెందిన మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ పేర్కొన్నారు. మిగతా 2లో

## తదుపరి లక్ష్యం చైనాయే



రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపేస్తామన్న ప్రధాని మోదీ

ఈ విషయాన్ని వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తామని మిగతా 2లో

## పాక్, అఫ్గాన్ మధ్య మళ్లీ ఘర్షణ



15 మంది పౌరులు మృతి.. 100 మందికి గాయాలు

పాక్ సైన్యం కాల్పుల్లో 50 మంది తాలిబన్లు బలి!

ఇస్లామాబాద్: ఒకప్పటి సన్నిహిత మిత్రదేశాలైన మిగతా 2లో

## చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..

# ఏపీకి అండగా ఉంటాం



**మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మోడీ**

**ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్**

**రాష్ట్రంలో రూ. 13,429 కోట్లతో అభివృద్ధి పనులు..**

**రెండు ప్రాజెక్టులు జాతికి అంకితం**





ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. మిగతా 2లో

శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ

దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్టు వెల్లడి

ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని

మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ

రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు.

## 'సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగిస్తామన్నారు.. ఏమైంది?'



- టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీ అని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- మహిళలను అవమానించడమే టీడీపీ నేతల అలవాటుగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు.
- జీడీ నెల్లూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మీ కోసం ఎమ్మెల్యే థామస్ నీచంగా మాట్లాడరని, మహిళలను అవమానించినా చంద్రబాబు ఏమి అనరు అనే ధైర్యంతో రెచ్చిపోతున్నారని వరుదు కళ్యాణి మండిపడ్డారు. మిగతా 2లో

## సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది

**నకిలీ మద్యం కేసులో ఉన్నది లోకేష్, ఎంపీ: దేవినేని అవినాష్**

ఏపీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్.

తప్పుడు కేసులతో బీసీ నాయకుడు జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అంటూ ఆరోపించారు.



ఏపీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్, తప్పుడు కేసులతో బీసీ నాయకుడు జోగి రమేష్‌ను మిగతా 2లో

## ప్రధాని మోడీని కర్మయోగిగా చూస్తాం



మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు: పవన్ కల్యాణ్

ప్రధాని మోదీపై ని పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం

ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు

కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష మిగతా 2లో

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్

**ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే**

కర్నూలులో 'సూపర్ జీఎస్టీ' సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

నరేంద్ర మోదీ పేరుకు విజయం అన్నదే అర్థమని కితాబు

ప్రధాని సహకారంతోనే విశాఖ ఉక్కు, రైల్వే జోన్ సాధ్యమయ్యాయని వెల్లడి

సభకు హాజరైన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ వంటకాలే కాదు ఏపీలో పెట్టుబడులకూ ఘాటు ఎక్కువే.. మంత్రి లోకేశ్



కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. మిగతా 2లో

## పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి డబ్బు ముడుతోంది

ఈ కీలకమైన భాగస్వామ్యాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అహంభావంతో, తన స్వార్థం కోసం చెడగొడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ కుమారుడికి పాకిస్థాన్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బు ముడుతోందని ఆరోపిస్తూ.. ఈ డబ్బు కోసమే ట్రంప్ భారత్ పై కక్ష కట్టారని పేర్కొన్నారు. తన స్వార్థం కోసం అమెరికా ప్రయోజనాలను కూడా పక్కన పెడుతున్నారని విమర్శించారు.చైనాను ఎదుర్కోవడంలో అమెరికాకు అత్యంత కీలకమైన, నమ్మకమైన భాగస్వామి భారతదేశమేనని ఇమాన్యుయేల్ చెప్పారు. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. భారత్ పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది తానేనని ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ తోసిపుచ్చడమూ ఓ కారణమేనని చెప్పారు. కాగా, రహమ్ ఇమాన్యుయేల్ గతంలో జపాన్ కు అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో అమెరికా, భారత్ సంబంధాలపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## తదుపరి లక్ష్యం చైనాయే

భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం మాస్కోను ఆర్థికంగా ఏకాకిని చేసే అంతర్జాతీయ ప్రయత్నాలలో ఒక 'పెద్ద ముందడుగు' అని ఆయన అభివర్ణించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ కీలక విషయాన్ని తెలిపారు. "భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై నేను సంతోషంగా లేను. అయితే, ఇకపై కొనబోమని ఈరోజు ఆయన (మోదీ) నాకు హామీ ఇచ్చారు" అని ట్రంప్ పేర్కొన్నారు. దీని తర్వాత చైనాను కూడా ఇదే విధంగా ఒప్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో రష్యా చమురు ఆదాయానికి గండికొట్టేందుకు వాషింగ్టన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ భారత్ ఈ నిర్ణయం తీసుకుంటే, అది ప్రపంచ ఇంధన దౌత్యంలో ఒక కీలక మలుపు అవుతుంది. రష్యాకు అతిపెద్ద ఇంధన వినియోగదారులలో ఒకటైన భారత్ వైఖరి మారితే, ఇతర దేశాలపై కూడా దాని ప్రభావం పడే అవకాశం ఉంది.అయితే, డొనాల్డ్ ట్రంప్ చేసిన ఈ ప్రకటనపై వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు. ప్రధాని మోదీ నిజంగానే అలాంటి హామీ ఇచ్చారా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా, ఈ ప్రక్రియ ఒకేసారి పూర్తికాదని, దీనికి కొంత సమయం పడుతుందని, అయితే త్వరలోనే ఇది ముగుస్తుందని ట్రంప్ తన వ్యాఖ్యలకు జోడించారు.

## పాక్, అఫ్గాన్ మధ్య మళ్లీ ఘర్షణ

పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. ఇరుదేశాల సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణ జరిగింది. కాందహార్ ప్రావిన్స్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైన్యం, తాలిబన్ ఫైటర్ల మధ్య కాల్పులు జరిగాయి. తర్వాత ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో 15 మంది సాధారణ పౌరులు మరణించారు. 100 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 80 మందికిపైగా మహిళలు, చిన్నారులే ఉన్నారు. పాక్ దాడిలో దాదాపు 50 మంది తాలిబన్లు మరణించినట్లు సమాచారం. సరిహద్దుల్లో ఘర్షణ నానాటికీ ముదురుతుండడంతో పాక్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఖతార్, సౌదీ అరేబియా ప్రభుత్వాలను ఫోన్‌లో సంప్రదించింది. అఫ్గాన్ సరిహద్దుల్లో శాంతి నెలకొనేలా మధ్యవర్తులుగా వ్యవహరించాలని, వెంటనే జోక్యం చేసుకొని తాలిబన్లను ఒప్పించాలని కోరింది.

పరస్పరం నిందలు

తాలిబన్లకు సంబంధించిన 8 సైనిక పోస్టులు, 6 యుద్ధ ట్యాంకులు ధ్వంసమైనట్లు పేర్కొంది. తాలిబన్ల దాడిలో చమన్‌జిల్లాలో నలుగురు సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారని పాక్ వెల్లడించింది. ఒరాక్‌జాయ్ జిల్లాలో ఆరుగురు పాక్ పారామిలటరీ సిబ్బంది మృతిచెందినట్లు తెలిసింది. ఇరువర్గాల కాల్పుల నేపథ్యంలో సరిహద్దుల నుంచి వేలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. గత పది రోజులుగా సరిహద్దు మార్గాలను అధికారులు మూసివేశారు.

## నాకు రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పారు

టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లారు. ఈ క్రమంలో కొండా సురేఖ కూతురు సుస్మిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా తాజాగా ఈ ఇష్యూపై కొండా సురేఖ భర్త, కాంగ్రెస్ నాయకులు కొండా మురళి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డితో తమకు ఎలాంటి వైరుద్యాలు లేవని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి తరవాత తెలంగాణకు అంతటి వ్యక్తి రేవంత్ రెడ్డి అనుకున్నామని ఆయన సీఎం కావాలని కోరుకున్నామని చెప్పారు. ఎవరైనా సృష్టిస్తే దానికి తాను బాధ్యుడిని కానని చెప్పారు. వరంగల్ లో పార్టీ మీటింగ్ ఉందని దానికోసమే వచ్చానని చెప్పారు. ఇంటివద్ద ఏం జరిగిందో తనకు పూర్తిగా తెలియదని చెప్పారు. ఓఎస్‌డీ సుమంత్ విషయం కూడా తనకు తెలియదని అన్నారు. పార్టీ మీటింగ్ కు కొండా సురేఖ కూడా వస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తను ఇప్పటివరకు ఒకసారి కూడా సెక్రటరేట్‌కు వెళ్లలేదని ఇకపై కూడా వెళ్లనని చెప్పారు. కొండా సురేఖ చాంబర్ వాస్తు చూడటానికి మాత్రమే ఒకసారి వెళ్లానని అన్నారు.

### 'సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగిస్తామన్నారు.. ఏమైంది?'

టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీ అని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. మహిళలను అవమానించడమే టీడీపీ నేతల అలవాటుగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు. జీడీ నెల్లూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మీ కోసం ఎమ్మెల్యే థామస్ నీచంగా మాట్లాడరని, మహిళలను అవమానించినా చంద్రబాబు ఏమి అనరు అనే ధైర్యంతో రెచ్చిపోతున్నారని వరుదు కళ్యాణి మండిపడ్డారు. ' టిడిపి నేతల వాళ్ళ ఇంట్లో వాళ్ళని అంటే ఎలా ఉంటుంది. దళిత మహిళ అని కూడా చూడకుండా వ్యక్తిత్వ హననం చేశారు. ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే కృపాలక్ష్మికి ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలి. కృపాలక్ష్మి నిజాలు మాట్లాడితే ఆమెపై దాడి చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో టిడిపి నేతలు కాలకేయుల్లా ప్రవర్తిస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జనసేన మహిళ నేత వీడియోలు తీయించాడు..డబ్బులు ఎరచూపి వీడియోలు తీయించారని కోట వినూత ఆరోపించారు. తప్పుడు పనులు చేసిన వారిపై పోలీసులను ఉపయోగించడం లేదు. సుగాలి ప్రీతి తల్లిని నిర్బంధించడానికి మాత్రం పోలీసులను వాడుతున్నారు. సుగాలి ప్రీతి తల్లిని అడ్డం పెట్టుకొని పవన్ ఓట్లు దండుకున్నారు.సుగాలి ప్రీతి కేసును సిబిఐకు ఇస్తామని ఎన్నికలకు ముందు పవన్ మాట్లాడారు. సుగాలి ప్రీతి తల్లికి న్యాయం చేయాల్సిన బాధ్యత బాబు పవన్ కళ్యాణకు లేదా?, సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారు సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారుమారయ్యాయి..?, ఎన్నికల్లో ఓట్ల కోసం సుగాలి ప్రీతి కేసును వాడుకున్నారు. జడ్పీ చైర్పన్ ఉప్పాల హారికపై టిడిపి గుండాలు దాడి చేశారు. కేసు పెడితే కనీసం పోలీసులు పట్టించుకోలేదు. రాష్ట్రంలో మహిళలపై ఎన్ని దాడులు జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మహిళల పట్ల తప్పులు చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?' అని ప్రశ్నించారు వరుదు కళ్యాణి.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొని ఇల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని పేర్కొన్నారు. పేదల పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతోనే ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. "ఇందిరమ్మ ఇళ్లు పేదల కలల సాకార రూపం. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు-కూలీలకు అండగా నిలుస్తోంది. రైతును రాజుగా చూడాలనే ధ్యేయంతోనే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం," అని సీతక్క తెలిపారు.తొమ్మిది నెలల్లోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణ మాఫీ, అలాగే రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపట్టినట్లు వివరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు ప్రభుత్వం మూడు విడతల్లో చర్యలు చేపడుతోందన్నారు. అలాగే ఏడు లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, పదిహేడు లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లను నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు.

## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది

మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు సహా 61 మంది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే.ఈ పరిణామంపై కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'అమిత్ షా దృఢమైన సంకల్పానికి ఇది నిదర్శనం. అమిత్ షా అనుకున్నట్లు 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తిగా అంతం కావడం ఖాయం.అంతర్గత భద్రత పట్ల అమిత్ షా రాజీలేని వైఖరి, దృఢమైన అమలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయి. ఆయన మాటలు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని చెప్పడానికి ఈ లొంగుబాటులే నిదర్శనం.

## రెయిన్ అలర్ట్.. ఏపీలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు

ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు.

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం.. ఏపీకి అండగా ఉంటాం

అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి.ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.కర్నూలు నుండి హెలికాప్టర్‌లో శ్రీశైలం బయలుదేరిన ప్రధాని మోదీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.మల్లికార్జునస్వామి ఆలయంలో మోదీ రుద్రాభిషేకం చేయగా, భ్రమరాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజ చేశారు. ప్రధానితో పాటు కర్నూలు నుండి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకే హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండ్ అవ్వడగా అక్కడ నుండి రోడ్డు మార్గంలో శ్రీశైలం చేరుకున్నారు. మోదీ పర్యటన నేపథ్యంలో ముందస్తుగానే శ్రీశైలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రత సైతం కట్టుదిట్టం చేశారు.ప్రధాని మోదీ నేడు కర్నూలు, శ్రీశైలంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే ఆయన కర్నూల్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు.మోదీకి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ నజీర్ ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని శ్రీశైలం వెళ్లనున్నారు. శ్రీశైలంలో ప్రత్యేక పూజలు చేసి తరవాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం అక్కడ నుండి కర్నూలుకు వెళ్లనున్నారు.మధ్యాహ్నం 2.30 గంటలకు కర్నూలు చేరుకుని రూ.13,400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. తరవాత భారీ బహిరంగసభకు హాజరై ప్రసంగిస్తారు. మోదీ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సహా మంత్రులు సైతం పాల్గొంటారు. శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తన కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ప్రధాని మోదీకి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం జరిపించారు. 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో గురువారం కర్నూలులో జరిగే బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు.ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి తొలుత ఆయన హెలికాప్టర్‌లో శ్రీశైలం మల్లన్న దర్శనా నికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో ఆయనతో పాటు సీఎం చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా వెళ్లాల్సి ఉంది. అయితే.. ప్రధానిని హెలికాప్టర్‌లో పంపించి.. వారు రోడ్డు మార్గంలో వెళ్లాలని భావించారు.అయితే.. ప్రధాన మంత్రి పర్యటన కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం ఉండాలని పీఎంవో నుంచి వచ్చిన సమాచారంతో సీఎం చంద్రబాబు ప్రధానితో పాటు హెలికాప్టర్ ఎక్కివెళ్లేందుకు రెడీ అయ్యారు. ఇక, గవర్నర్, డిప్యూటీ సీఎంలు రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లేందుకు.. కాన్వాయ్‌లు రెడీ చేసుకున్నారు. అయితే.. ప్రధాని హెలికాప్టర్ ఎక్కుతున్న సమయంలో ఆశ్చర్యంగా.. ఆయనే పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించారు. రండి.. అందరం కలిసి వెళ్దాం.. అని అన్నారు. కానీ, ప్రొటోకాల్ లో ఈ విషయం లేదు.దీంతో అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. కానీ, అక్కడికక్కడ ఎలాంటి నిర్ణయం తీసుకోలేక.. ప్రధానిని వారించే ప్రయత్నం చేయలేక పోయారు. ఈ హెలికాప్టర్‌లో ఏడుగురు ఎక్కే అవకాశం ఉంది. ప్రధాని, ఆయన భద్రతా సిబ్బంది ముగ్గురు ఉంటారు. ఇక, సీఎం చంద్రబాబు.. ఆయన భద్రతా సిబ్బందిలో ఒకరు ఉంటారు. ఇంక ఒకే ఒక్క సీటు ఖాళీ ఉంటుంది. దానిని జాగ్రత్తల కోసం ఉంచుతారు. కానీ, ప్రధాని పవన్‌ను ఆహ్వానించేసరికి.. సీఎం చంద్రబాబు సెక్యూరిటీ వెనక్కి తగ్గారు. దీంతో ప్రధాని పిలుపును అందుకున్న పవన్.. అదే హెలికాప్టర్లో శ్రీశైలం వెళ్లారు. అంతేకాదు.. ప్రధాని తనపక్క సీటులోనే పవన్‌ను కూర్చోవాలని చెప్పడం మరో విశేషం.కర్నూలులో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభ వేదిక నుంచి ప్రధాని మోదీ వివిధ ప్రాజెక్టులను వర్చువలుగా ప్రారంభించారు.వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**శంకుస్థాపనలు:**

విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు
ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు
కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ - రూ. 493 కోట్లు
పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య
రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు
సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు

**ప్రారంభోత్సవాలు:**

రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు
కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు
కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు
గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి - రూ. 98 కోట్లు
కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు
రోడ్డు - రూ. 13 కోట్లు
పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు
నిమ్మకూరులోని బీజూలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి
కేంద్రం - రూ. 362 కోట్లు
చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ. 200 కోట్లు

**జాతికి అంకితం:**

కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు- రూ. 546 కోట్లు
శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్
పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు.

# కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు

కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్, స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాయలసీమకు సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయని చంద్రబాబు చెప్పారు."సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోదీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేత. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. విరామం, విశ్రాంతి లేకుండా నిర్విరామంగా ప్రజాసేవలోనే ఉంటున్న అరుదైన వ్యక్తి మోడీ. ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచి సూపర్ పవర్‌గా తయారవుతుంది. 11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు, 81 కోట్ల మందికి ఉచితంగా రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కి.మీ మేర కొత్త హైవేలు, 86 ఎయిర్ పోర్టులు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత ప్రధాని మోడీదే. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ప్రధాని మోడీదే ఇది ఆల్ టైం రికార్డు. ప్రధాని సంకల్పంతోనే 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 4వ స్థానానికి వచ్చింది. 2028 నాటికి 3వ, 2038కి 2వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుంది. ఆర్థికంగా మనం బలం ఏంటో ఈ విజయాలు చెబితే...సైనికంగా మన బలం ఏంటో ఆపరేషన్ సింధూర్ చాటింది." అని చంద్రబబు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్' ఒక ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆకర్షణీయమైన పథకాలు, సంస్కరణలు తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గురువారం కర్నూలు జిల్లా శివారు నన్నూరు సమీపంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి జస్టిస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏర్పడిన 'డబుల్ ఇంజిన్ సర్కార్' వల్ల రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రాష్ట్రంలో తాము అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు, కేంద్రం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ తోడవడంతో ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' రూపంలో లబ్ధి కలుగుతోందని వివరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశవ్యాప్తంగా 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఇది ప్రజలపై పన్నుల భారాన్ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశంపై ఇప్పటికే 98 వేల కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించామని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. 'నేను ఎంతో మంది ప్రధానులతో కలిసి పనిచేశాను, కానీ మోదీ వంటి అసమానమైన నాయకుడిని ఎప్పుడూ చూడలేదు. ఎలాంటి విశ్రాంతి లేకుండా దేశ ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన మనందరి భవిష్యత్తును కాపాడే నాయకుడు. సరైన సమయంలో దేశానికి లభించిన సరైన నేత మోదీ," అని అన్నారు. పాతికేళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా సేవలో స్థిరంగా నిలిచిన మోదీకి ఈ 21వ శతాబ్దం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ దార్శనికత వల్లే 2047 నాటికి ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని చంద్రబాబు కొనియాడారు. ఆయన నాయకత్వంలోనే దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరిందని గుర్తు చేశారు. మాటలతో కాకుండా చేతలతో సమాధానం చెప్పే వ్యక్తి మోదీ అని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా దేశ సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం-2, పెన్షన్ల పెంపు వంటి సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి నేతలకు మద్దతు తెలిపారు.ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో చేరారు.

# సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది

ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అంటూ ఆరోపించారు. నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ పార్టీ నేతలే అని చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం వ్యవహారంలో లోకేష్, మైలవరం ఎమ్మెల్యే, విజయవాడ ఎంపీ ఉన్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.జోగి రమేష్ ను కలిసిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఉదయం జోగి రమేష్‌ను కలిశారు. ఈ క్రమంలో ఆయనపై టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. అనంతరం, దేవినేని అవినాష్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీలో 15 నెలలుగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసులతో జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వ నీచ రాజకీయాలను జోగి రమేష్ ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. జోగి రమేష్‌కు వైఎస్సార్‌సీపీ పూర్తి అండగా ఉంటుంది. నకిలీ మద్యం వ్యవహారంలో సీబీఐ ఎంక్వైరీ వేయాలని జోగి రమేష్ ధైర్యంగా అడిగారు. తనపై వస్తున్న ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు. నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ నేతలే. నకిలీ మద్యం వ్యవహారంలో లోకేష్, మైలవరం ఎమ్మెల్యే, విజయవాడ ఎంపీ ఉన్నారు. జయచంద్రారెడ్డి, జనార్ధన్ రావు నెలనెలా మామూళ్లు చినబాబు, వసంత కృష్ణప్రసాద్, ఎంపీ చిన్నికి పంపించారు. టీడీపీ నేతలు దొరికిపోవడంతో వైఎ?స్సార్‌సీపీపై నీచ రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీ పెట్టిన తప్పుడు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం.పోలీసులు కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ సెక్షన్లను వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%) నేతలపై పెడుతున్నారు. టీడీపీ తప్పుడు ప్రచారాలపై వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీస్ కమిషనర్ కలవలేదు. అదే టీడీపీ నుంచి చోటా మోటా నేతలు వెళితే సీపీ వారిని కలిశాడు. పోలీస్ కమిషనర్ ప్రజల కోసం పనిచేస్తున్నారా? టీడీపీ నేతల కోసం పనిచేస్తున్నారా?. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పదవుల కోసం బుద్ధా వెంకన్న ఆరాటపడుతున్నాడు. వైఎస్సార్‌సీపీ నేతలపై విమర్శలు చేస్తే పదవులు వస్తాయని బుద్ధా వెంకన్న అనుకుంటున్నాడు అని టసెటైరికల్ కామెంట్స్ చేశారు. అలాంటప్పుడు ఆయన ఫొటో లేకుండా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నా' అని అన్నారు. బుధవారం బంజారాహిల్స్ జాగృతి కార్యక్రమంలో ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు చేపట్టనున్న జనంబాట.. పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ అనే చెట్టునీడలో ఉన్న అన్ని రోజులూ ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశానన్నారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఫొటోతో జనం బాటపట్టడం నైతికతకాదని తెలిసి అలాంటి పని చేయడం లేదన్నారు. ఇది అగౌరవపరిచే ఉద్దేశం ఏ మాత్రమూ కాదన్నారు. తన తండ్రి లేకుండా తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక రాష్ట్రం లేదన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్

వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు.భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారుఆంధ్రా వంటకాలకు ఘాటు ఎక్కువ అని మన పొరుగు రాష్ట్రాల వారు అంటుంటారని, చూస్తుంటే మన రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు కూడా ఘాటు ఎక్కువే ఉన్నట్లుందని మంత్రి నారా లోకేశ్ చమత్కరించారు. విశాఖలో గూగుల్ పెట్టుబడులను ఉద్దేశించి మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పెట్టుబడుల సెగ పొరుగువారికి ఇప్పటికే తగులుతున్నట్లు ఉందని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

**ప్రధానిని కర్నూలుకు స్వాగతించడం గర్వకారణం..**

ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కర్నూలులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లతో కలిసి మంత్రి నారా లోకేశ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రధానిని కర్నూలుకు ఆహ్వానించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మంత్రి ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ శ్రీశైలంలో మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారని వెల్లడించారు. అనంతరం రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని మంత్రి నారా లోకేశ్ తన ట్వీట్ లో వెల్లడించారు.

# ప్రధాని మోడీని కర్మయోగిగా చూస్తాం

ఎలాంటి ఫలితాలు ఆశించకుండా కేవలం దేశ సేవే పరమావధిగా పని చేస్తున్న ప్రధాన నరేంద్ర మోడీ ని మనం కర్మయోగిగా చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఇవాళ కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పేందుకు కర్నూలులో ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. మోదీ దేశాన్ని మాత్రమే కాదని, రెండు తరాలను నడుపుతున్నారని తెలిపారు.ప్రపంచమంతా దేశం వైపు తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకొచ్చారని కొనియాడారు. ఒక తరం కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు అంటూ ప్రశంసించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు.కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# శ్రీకాళహస్తీశ్వర ఈ.ఓ ని కలిసిన బోర్డు మెంబర్ కొప్పర్ల. నాగరాజు

శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు కొప్పర్ల. నాగరాజు ఈవో బాపిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన కొప్పర్ల నాగరాజును సన్మానించడం జరిగింది. శ్రీకాళహస్తి ఇరిగేషన్ టెక్నికల్ ఆఫీసర్ వంకీపురం. వేణు దుశ్యాలావతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన జ్ఞానప్రసునాంబసమేత వాయు లింగేశ్వర స్వామిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట. చంద్రశేఖర్, విజయనగరం,అనకాపల్లి జిల్లాల నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు జి సత్యనారాయణ, పి.రమేష్,రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, పి.సత్యనారాయణ రాష్ట్ర సాధికారతి కమిటీ సభ్యులు కోటిపల్లి చంద్రశేఖర్, కాకినాడ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు చిప్పల.శీను, తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవే జీవిత ఆశయం

**– డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:



ప్రజాసేవనే తన జీవిత ధ్యేయమని విశాలాంధ్ర జాతీయ దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు పేర్కొన్నారు. సత్యవేడు నియోజకవర్గంలోని బుచ్చినాయుడుకండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు 70 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్స్, పెన్సిల్లు, పెన్నులు వంటి అవసరమైన సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ కోటేశ్వరబాబు మాట్లాడుతూ.. తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించడమే తన లక్ష్యమని చెప్పారు. తాను పేద కుటుంబంలో జన్మించినందున పేద విద్యార్థుల కష్టాలు బాగా తెలుసునని, విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సేవా కార్యక్రమం చేపట్టానని తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. సుబ్రహ్మణ్యం సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చి విద్యార్థులతో గడపడం చాలా ఆనందంగా అనిపించిందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చలముని, స్వరూప, పవిత్ర, విశాలాంధ్ర తొట్టంబేడు విలేకరి పురుషోత్తం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్మిత – హరికృష్ణ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలోని మాజీ కౌన్సిలర్ లతమ్మ, కొండయ్య దంపతుల కుమార్తె గుడిపాటి సుస్మిత మరియు అల్లుడు మద్దిమడుగు హరి కృష్ణ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, అలాగే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులు సుస్మిత,హరికృష్ణ దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సౌభాగ్యంతో నిండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఏజెన్సీస్ సురేష్ , కంటా ఉదయ్ కుమార్, కొల్లూరు హరినాథ్ నాయుడు, సాధనమున్న రాయల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించిన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం నాడు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి, అంతరాలయ దర్శనం మరియు వేదాశీర్వచనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం ఆయన శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏ.ఈ.ఓ. మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీ.ఆర్.ఓ రవి, అలాగే శ్రీకాళహస్తి బీజేపీ నాయకులు కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక అనిల్ కుమార్ యాదవ్

గాయత్రి వార్తలు:

కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం.ఎస్.పి. కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం.పి. రాబర్ట్ బ్రూస్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అదేవిధంగా ఓట్ చోరీ అంశానికి సంబంధించి మాట్లాడుతూ ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు.2024 లోక్సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ ని క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం దుర్మార్గమన్నారు, స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ – బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా



నిర్వహించామని, బిజెపి – బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు.

# డి సి సి అధ్యక్షుడి ఎన్నికకు కార్యకర్తల అభిప్రాయ సేకరణ

**– కాంగ్రెస్ పార్టీ లో యువతకు ప్రాధాన్యత**

గాయత్రి వార్తలు:

శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ,పీసీసీ,డీసీసీ అబ్జర్వర్లు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఎంఎస్పి కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని (డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎఐసిసి సభ్యులు తమిళనాడు రాష్ట్రంలోని తిరుణవేలి మెంబర్ అఫ్ పార్లమెంట్ రాబర్ట్ బ్రూస్ ,పీసీసీ ఉపాధ్యక్షులు కోటం రెడ్డి వినయ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాస్ రావు , దొడ్ల వెంకటేష్ గౌడ్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి ,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుందని,ఏఐసీసీ ఆదేశాల మేరకు,పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించాడం జరుగుతుందని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.అలాగే ప్రతి ఒక్క కార్యకర్త అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని పార్టీ బతోపేతానికి కృషి చేస్తు వస్తున్న ఏకకై పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తిరుణవేలి మెంబర్ అఫ్ పార్లమెంట్ రాబర్ట్ బ్రూస్, అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన,పార్టీ పట్ల నిబద్ధత కలిగిన,క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని



పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటం రెడ్డి వినయ్ రెడ్డి,పార్టీ ఐక్యతను కాపాడుతూ,శేరిలింగంపల్లి ప్రజలతో మమేకమైన నాయకత్వంతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ యువతకు ప్రాధాన్యం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,డీసీసీ కమిటీలో యువతకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని వారి అభిప్రాయాన్ని తెలియజేసారు.

# తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలి...

**– బెరి రామచంద్ర యాదవ్**

గాయత్రి వార్తలు:



జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాలకు బీసీ సంఘాలకు మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులకు సోదరిమణులకు పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బెరి రామచంద్ర యాదవ్. మరియు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బిసి కులాల్లో నీ సంఘాలు మరియు బిసి ప్రజానీకం ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ప్రజానీకం ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ మిగతా పార్టీలు బంద్ కు పూర్తి మద్దతు తెలిపారు అందరు కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ విజయవంతం చేయాలని కోరడం జరిగింది. బహుజన మిత్రులారా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ మీరు కూడా వెనుకబడిన కులాలే మీరందరూ కూడా బంద్ కు పూర్తి మద్దతు తెలియజేస్తూ సంపూర్ణంగా విజయవంతం చేయాలని కోరుతూ అగ్రవర్ణకుల పేదలారా మీకు మాలాగే అన్యాయం జరిగింది. మీకు రిజర్వేషన్లు ఉంటుంయి.మీరు పేదలు మాకు పూర్తి మద్దతు తెలియజేస్తూ న్యాయపోరాటంలో భాగం కావాలని పిలుపునిస్తున్నాం. ఈ దానస్వామ్యంలో ప్రజాస్వామ్యం ముసకులో పిడికెడు లీడర్లు అనబడే నాయకులు భూస్వాములు ధనవంతులు మనకు అన్యాయం చేస్తున్నారూ. మీకు కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొని విజయవంతం చేయాలని బేరి రామచంద్ర యాదవ్, మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బర్క కృష్ణ, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాజు గౌడ్, పద్మశాలి కిషోర్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం విష్ణు, వటరాజుల సంఘం రాజేష్, పిలుపునివ్వడం జరిగింది.

# జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**అక్టోబర్ 16 గాయత్రి వార్తలు:** ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం



అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

- పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు,సుప్రీంకోర్టు తీర్పుతో లోకల్ ఎలక్షన్స్ ఉంటాయో..ఉండవో ననే అయోమయ స్థితి
- గ్రామాలకు గడ్డుకాలం..గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డ పరిస్థితులను తెచ్చిపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం....
- కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**అక్టోబర్ 16గాయత్రి వార్తలు:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డ పరిస్థితి



ఎదురవుతోందన్నారు.గ్రామస్థాయిలోని లడొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్లు అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం..జీవోలు ఇచ్చేసి.. ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి..కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది..? రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని , హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే , ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

12

# యూరియా కొరత లేదు

*శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:*
*రిపోర్టర్: రంజిత్ చిత్తూరి*



రబీ సీజన్లో రైతులకు యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి అన్నారు, రైతులకు యూరియా పంపిణీకి నూతనంగా వ్యవసాయ శాఖ యూరియా కార్డులు సిస్టన్ని తీసుకువచ్చింది. రైతులు యూరియా కోసం అవస్థలు పడకుండా ప్రతి రైతుకు పొలానికి సంబంధించిన వివరాలుతో ఎన్ని బస్తాలు యూరియా పొందాలో వివరాలు తెలుపుతూ యూరియా కార్డును అందజేస్తున్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు యూరియా కార్డులను వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు యూరియా కొరత లేదన్నారు. రైతులు యూరియా పొందడానికి కార్డులు అందజేస్తున్నామని ప్రతి రైతుకు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. కౌలు రైతుకు కూడా యూరియా కార్డు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియా వినియోగించవద్దని భూసారాన్ని దృష్టిలో ఉంచుకొని పంట దిగుబడి దెబ్బ తినకుండా ఎకరాకు మూడు బస్తాలు యూరియా మాత్రమే వినియోగించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం యూరియా కొరత లేదని, రాబోయే రబీ సీజన్ కోసం ఇప్పటికే 700 టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. జనవరి వరకు యూరియాను సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. రైతులు తమ కావాల్సిన యూరియాను రైతు భరోసా కేంద్రాల్లోనూ, సింగల్ విండోల వద్ద ,ఇతర షాపులు వద్ద విరివిరిగా పొందవచ్చు అని అన్నారు.

# TRANZINDIA ఆన్లైన్ మార్కెటింగ్ కంపెనీ పేరుతో నిరుద్యోగులకు కుచ్చుటోపి

## వేలకు వేలు డబ్బులు కట్టి మోసపోతున్న నిరుద్యోగ యువతీ, యువకులు

*శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:*
*రిపోర్టర్: రంజిత్ చిత్తూరి*




శ్రీకాళహస్తి పట్టణంలోని ధర్మరాజులు గుడి దగ్గర TRANZINDIA పేరుతో ఆఫీసును ఏర్పాటు నిరుద్యోగ యువత యువకులకు కుచ్చుటోపి పెడుతున్నారు. బాధితులు ఇచ్చిన వివరాల ప్రకారం ఒక్కో వ్యక్తి దగ్గర 13 వేల రూపాయల వరకు కట్టించుకోని ప్రతినెల 25 వేల రూపాయలు జీతం ఇస్తామని మీరు ఒక మనిషిని జాయిన్ చేయించాలని వారి వద్ద నుండి 13 వేల రూపాయలు కట్టించాలని చెప్తారు.తీరా జీతం ఇవ్వకపోగా వారిపై ప్రతి దాడికి దిగి నిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కడప,కర్నూలు,అనంతపురం మొదలైన బయట ప్రాంతాల నుంచి వచ్చి మోసపోతున్నామని నిరుద్యోగులు లబో దిభోమంటున్నారు. శ్రీకాళహస్తిలో ఇలాంటి కంపెనీలు లోన్స్ తీసిస్తామని, ఆశ చూపి ప్రాసెసింగ్ ఫీజులని మోసం చేస్తున్నారు అని బాధితులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాది ఇచ్చి తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# 65 వారం పేట బ్రదర్స్ అన్నదానం కార్యక్రమం

*శ్రీకాళహస్తి, అక్టోబర్ 16, గాయత్రి వార్తలు :*
*రిపోర్టర్: రంజిత్ చిత్తూరి*




అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని పేట బ్రదర్స్ అన్నారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 65వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను జనసేన నాయకులు పేట చిరంజీవి మాట్లాడుతూ మా పైన ఎటువంటి తప్పుడు ప్రచారాలు చేసిన మా కార్యక్రమాలను మా ఆశయాలను ఎవరు ఆపలేరని తెలిపారు ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, తేజ, మనీ ,మహేష్,నవీన్, చందు, ముని చంద్ర, రాజా,చందు,వీర మహిళలు బత్తెమ్మ, పద్మ,, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై అవగాహన

*శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:*
*రిపోర్టర్: రంజిత్ చిత్తూరి*




పట్టణంలోని శరవణ ఆటోమొబైల్స్ లో గురువారం జిఎస్టి అవగాహన సదస్సు చేపట్టారు.ఈ అవగాహన సదస్సును శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. శ్రీకాళహస్తి వాణిజ్య పన్నుల శాఖ అధికారి చెన్నారెడ్డి పాల్గొన్నారు, ఆటోమొబైల్స్ పై ఇతర వస్తువులపై జీఎస్టీ తగ్గిందని అన్నారు, జీఎస్టీకి ముందు వస్తువులకు కూడా ప్రస్తుతం విక్రయిస్తుంటే జిఎస్టి తగ్గింపు వర్తిస్తుందని అవగాహన కల్పించారు.జీఎస్టీ తగ్గింపు అమలు చేయడం లేదని శ్రీకాళహస్తిలోనే మొట్టమొదటిసారిగా ఫిర్యాదులు వచ్చాయని వాటికి పరిష్కారం చూపుతామన్నారు,కచ్చితంగా డీలర్లు వ్యాపారస్తులు జీఎస్టీ తగ్గింపు అమలు చేస్తూ లబ్ధిదారులకు తగ్గింపు ఫలాలు అందించాలన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కొనుగోలు పెరిగి ఉపాధి అవకాశాలు పెరుగతాయని ఇది సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిఎస్టి తగ్గింపు ఫలాలు ప్రతి కుటుంబానికి అందాలన్న లక్ష్యంగా విస్తృత అవగాహన కల్పిస్తున్నారని,ఆటోమొబైల్స్ విక్రయాలకు జీఎస్టీ తగ్గింపు ఎంతో దోహదపడుతుందన్నారు.అయితే వాహనాలు విక్రయం చేసేప్పుడే తాత్కాలిక రిజిస్ట్రేషన్ తో పాటు హెల్మెట్ అందించాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్స్ డీలర్లు ప్రసాద్ రెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, రమణయ్య, రవి, షోరూమ్ మేనేజర్లు పాల్గొన్నారు.